## విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక | నిజం మా నైజం


**పంచాంగం - 25 డిసెంబర్ 2025 - గురువారం**


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
పుష్య మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:47
సూర్యాస్తమయం - సా. 5:45
తిథి - పంచమి మ. 1:39 వరకు
తరువాత షష్ఠి
సంస్కృత వారం - బృహస్పతి వాసరః
నక్షత్రం - ధనిష్ఠ ఉ. 8:09 వరకు
తరువాత శతభిష
యోగం - వజ్ర మ. 3:05 వరకు
కరణం - భాలవ మ. 1:39 వరకు, భాలవ మ. 1:39 వరకు
వర్జ్యం - మ. 3:42 నుండి సా. 5:21 వరకు
దుర్ముహూర్తం - ఉ. 10:26 నుండి ఉ. 11:10 వరకు, మ. 2:49 నుండి మ. 3:33 వరకు
రాహుకాలం - మ. 1:38 నుండి మ. 3:00 వరకు
యమగండం - ఉ. 6:47 నుండి ఉ. 8:09 వరకు
గుళికాకాలం - ఉ. 9:31 నుండి ఉ. 10:54 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:11 నుండి తె. 5:59 వరకు
అమృత ఘడియలు - రా. 1:34 నుండి తె. 3:13 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:54 నుండి మ. 12:38 వరకు


సంపుటి: 3 సంచిక: 91 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ గురువారం, డిసెంబర్ 25 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# నూతన సంవత్సరంలో గ్రామాలకు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు

**హైదరాబాద్ :** నూతన సంవత్సరంలో పల్లెలకు ప్రత్యేక అభివ ృద్ధి నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్) కేటాయిస్తామని ప్రకటించారు.శాసన సభ్యులు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందరరేగా ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందరరేగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచిలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో దీరికాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం :



కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని వెల్లడి ంచారు. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివ ృద్ధి చేస్తామన్న సీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచిలు గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు.దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారన్న ఆయన, గ్రామాలు అభివ ృద్ధి చెందినప్పుడే దేశం అభివ ృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని వివరించారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందించారు.

# భారత తయారీ రంగాన్ని పూర్తిగా నిరుత్సాహపరిచింది బీజేపీనే



**న్యూ ఢిల్లీ :** భారత్‌లో తయారీ రంగాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిరుత్సాహపరిచిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇటీవల జర్మనీలోని బీఎండబ్ల్యూ ఫ్యాక్టరీ సందర్శనలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా మొబిలిటీ రంగంలో జరుగుతున్న మార్పులు, భారత్‌లో ఉద్యోగాల సృష్టి కోసం అవసరమైన కొత్త వృద్ధి నమూనా గురించి మాట్లాడారు. త్జాజాగా ఈ వీడియోను కాంగ్రెస్ పార్టీ తన ఎక్స్? ఖాతాలో పోస్ట్ చేసింది.'ఇంధన ఇంజిన్‌ల నుంచి ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు ప్రపంచం వేగంగా మారుతోందని తెలిపారు. ఈ మార్పు ఆటోమొబైల్ పరిశ్రమను పూర్తిగా మలుపుతిప్పుతోంది. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో చైనా పురోగతి సాధించింది. వేరే రకమైన మొబిలిటీని స్వీకరించడం వల్లే చైనాకు అది సాధ్యమైంది. భారత్? వంటి దేశాలు ఇంకా పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను నిర్మించాల్సి ఉంది. అయినప్పటికీ కొత్త దారిలో ముందుకు వెళ్లే అవకాశం కూడా ఉంది' అని రాహుల్ గాంధీ తెలిపారుకొద్ది మంది కార్పొరేట్ల చేతుల్లోనే ఆర్థిక శక్తి : రాహుల్ గాంధీభారత్ వంటి దేశాల్లో భారీ స్థాయిలో ఉద్యోగాలు సృష్టించాలంటే తయారీ రంగమే ఒక్కటైన మార్గమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అయితే బీజేపీ విధానాల వల్ల తయారీ రంగం వెనక్కి వెళ్లిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శక్తిని కొద్ది మంది పెద్ద కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరిస్తోంది. అంబానీ, అదానీ వంటి కొద్ది మంది చేతుల్లో శక్తిని కేంద్రీకరిస్తే వారు తయారీపై దృష్టి పెట్టరు. కేవలం ట్రేడింగ్ కంపెనీలు, చైనా ఉత్పత్తులను భారత్‌లో అమ్మడంపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. భారత్‌లో వినియోగిస్తున్న చాలా వస్తువులు చైనాలో తయారైనవేనని. మనకు తయారీ సామర్థ్యం ఉంది. జనాభా ఉంది. ఖర్చు నిర్మాణం ఉంది. అయినా మనం తయారీ చేయడం లేదు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.




TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## సూర్యాపేట జిల్లా పోలీస్ వార్షిక నివేదికను
# వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**- జిల్లా వ్యాప్తంగా 12 శాతం తగ్గిన నేరాలు.**
**- పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా పోలీసు సేవలను ప్రజలకు చేరువ చేశాం.**
**- పోలీస్ ప్రజా భరోసా ద్వారా సామాజిక అంశాలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజా నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళ వేధింపులపై విస్తృతంగా అవగాహన కల్పించాం.**
**- ఈ సంవత్సరం లో తీవ్రమైన నేరాలు 42.8 శాతం, దొంగతనాలు 32 శాతం, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, రోడ్డు ప్రమాద మరణాలు 26.6 శాతం తగ్గాయి.**
**- మహిళల సంబంధ నేరాలు 14 శాతం తగ్గాయి.**
**- పోలీసు పై ప్రజల్లో నమ్మకం కలిగించడం వల్ల 82 శాతం పిర్యాదులు పెరిగాయి.**
**- ప్రజల భద్రత, రక్షణలో పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.**
**- గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట భద్రత కల్పించాం.**
**- రాబోవు రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తాం, పోలీసు ప్రజా భరోసా కొనసాగిస్తాం.**
**.... నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)**
బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా పోలీస్ 2025 సంవత్సరం వార్షిక వేడుకను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు వెల్లడించారు. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలకు పోలీస్ సేవ మరింత చేరువ చేసామని సాంఘిక కార్యక్రమాలు, అక్రమ రవాణా, చట్టాల అమలు, మహిళల భద్రత, వేధింపుల నిర్మూలన, రోడ్డు భద్రత, సత్ప్రవర్తన పట్ల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని దీని ద్వారా 320 గ్రామాల్లోను, ఎస్సి, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన 60 విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం, తద్వారా జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో మొత్తంగా 12% నేరాలు తగ్గాయి ఇందులో ముఖ్యంగా తీవ్రమైన నేరాలు 42.8% తగ్గాయి, రోడ్డు ప్రమాదాలు 9 శాతం, 32.8 శాతం దొంగతనాలు తగ్గాయి, నేరాలను తగ్గించడంలో జిల్లా పోలీసు శాఖ ప్రగతి సాధించినది అని అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం రక్షణ కల్పించడంలో జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం రాత్రింబవళ్లు కృషి చేస్తుంది అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగినది, ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లకు ప్రజలకు పోలీస్ శాఖ ప్రతిష్ట భద్రత కల్పించింది, ఎన్నికల సందర్భంగా లక్ష ఇరవై వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది, 144 కేసుల్లో 10 లక్షల 53 వేల విలువైన 1740 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది, 429 కేసుల్లో 1488 మందిని బైండోవర్ చేయడం.పోలీసు సేవలను ప్రజలకు మరింత దగ్గరగా చేయడం ద్వారా పోలీస్ స్టేషన్ లకు ఫిర్యాదుల సంఖ్య బాగా పెరిగింది 2024 సంవత్సరంలో 10947 ఫిర్యాదులు రాగా ఈ సంవత్సరం 82 శాతం ఫిర్యాదుల సంఖ్య పెరిగి పోలీస్ స్టేషన్ల నందు 19925 అందాయి, పోలీసు ప్రజా భరోసా ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం వల్ల ప్రజల్లో భయం పోయి పోలీసులపై నమ్మకం పెరిగి నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. డయల్ 100 కు 2024 సంవత్సరంలో 34278 వ్యాధులు రాగా 2025 సంవత్సరంలో 32242 ఫిర్యాదులు వచ్చాయి ప్రతి ఫిర్యాదు పై సగటున 6.6 నిమిషాల్లో పోలీస్ సేవలను అందించాము అన్నారు. పోలీసు దర్యాప్తులో నైపుణ్యం పెరగడం, భద్రత కల్పించడం, తనిఖీలు, నిరంతర పెట్రోలింగ్ వల్ల జిల్లాలో తీవ్రమైన నేరాలు 42.8% తగ్గాయి 2024 సంవత్సరంలో 161 తీవ్రమైన నేరాలు నమోదు అవ్వగా 2025 సంవత్సరంలో 92 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి. ఇందులో ముఖ్యంగా అత్యాచారాల విషంలో 2024లో 84 కేసులు నమోదవగా 2025 సంవత్సరంలో వీటి సంఖ్య 46 శాతం తగ్గింది 45 కేసులు నమోదయ్యాయి, తీవ్రమైన దొంగతనాలు 2025 సంవత్సరంలో 56% తగ్గాయి, వంచన కేసులు పూర్తిగా నిర్మూలించాము, దేకాయిటీ, రాబరీలను సగం మేర తగ్గించాము అన్నారు. ముందస్తుగా నేరాలు నివారించడంలో భాగంగా గత సంవత్సరం 344 కేసుల్లో 1880 మందిని బైండవర్ చేయగా, 2025 సంవత్సరంలో 4562 బైండోవర్ చేసాము. ఈ సంవత్సరం ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 1104 మొబైల్స్ లలో 111 శాతం 1234 మొబైల్స్ స్వాధీనం చేసుకుని బాధితులకు అందించాం. సైబర్ మోసాలకు సంబంధించి ఈ సంవత్సరం 207 కేసులో 10 కోట్ల రూపాయలు మోసానికి గురి అవగా 1 కోటి 8 లక్షలు రికవరీ చేసి బాధితుల ఖాతాలో జమ చేయించాము.

గంజాయి అక్రమ రవాణాను నిరోధిస్తూ ఈ సంవత్సరం 36 కేసులు నమోదు చేసి 230 కేజీల గంజాయి చేసి 99 మందిని అరెస్టు చేయడం జరిగింది, అలాగే ప్రభుత్వ పంపిణీ బియ్యాన్ని అక్రమ మార్గంలో అమ్మేవారిని గుర్తించి 50 కేసులు నమోదు చేసి 616 క్వింటాల బియ్యము స్వాధీనం చేసుకొని 94 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా నిర్మూలిస్తూ ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేస్తూ ఈ సంవత్సరం అక్రమ రవాణాకు సంభందించి 426 కేసులు నమోదు చేసి 500 మందిని అరెస్టు చేయడం జరిగింది. ప్రస్తుత సమాజంలో అత్యంత దురలాటైన పేకాటపై పోలీసు ఉక్కు పాదం మోపి 87 కేసులు నమోదు చేసి 565 మందిని అరెస్టు చేయడం జరిగింది. దీనిలో 9.8 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణపై జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేసింది నివారణ చర్యలు తీసుకోవడం ప్రజల్లో అవగాహన కల్పించడం మూలాన ఈ సంవత్సరం తొమ్మిది శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. 2024 సంవత్సరంలో 622 రోడ్డు ప్రమాదాల్లో 278 మంది మరణించగా 2025 సంవత్సరంలో పోలీసు తీసుకున్న ముందస్తు జాగ్రత్తలు రోడ్డు ప్రమాదాలు 563 నవోదయాయి 26% రోడ్డు ప్రమాద మరణాలు తగ్గి 204 సంభవించాయి. ఈ సంవత్సరం 2 లక్షల 66 వేల మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం ఉలంగన చలానాలు మోదుచేసి ఏడు కోట్ల మీద జరిమానా విధించడం జరిగింది, అత్యంత ప్రమాదమైన డ్రంక్ అండ్ డ్రైవ్ కి సంబంధించి సంవత్సరం 12,440 మద్యం మత్తు కేసులు నమోదు చేసి 90 మందిని జైలుకు పంపడం జరిగింది, మద్యం తాగి వాహనాలు నడిపేవారు తుపాకీ కలిగిన ఉగ్రవాది కన్నా ప్రమాదమని ఎస్పీ తెలిపారు. పటిష్టమైన పెట్రోలియం, నిరంతర తనిఖీలవల్ల జిల్లాలో ఈ సంవత్సరం 32 శాతం దొంగతనాలు తగ్గాయి. గత సంవత్సరం 536 కేసులు నమోదవుగా ఈ సంవత్సరం 360 దొంగతనం కేసులు నమోదయ్యాయి ఇందులో 192 కేసులను చేదించి 1 కోటి 22 లక్షల రూపాయల సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది. దొంగతనాలకు గురైన ఖరీదైన బైకుల్లో ఈ సంవత్సరం 52 బైక్ లను రికవరీ చేయడం జరిగింది

ఈ సంవత్సరం 367 మిస్సింగ్ కేసులు నమోదవుగా 322 కేసులను ఛేదించడం జరిగింది, వెట్టి చాకిరి నిరాదరణకు గురైన పిల్లలను సంరక్షించడం కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ స్మైల్ ద్వారా ఈ సంవత్సరం 197 మంది బాలురులను 143 మంది బాలికలను గుర్తించి సంరక్షణ కేంద్రాలకు మరియు వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. మహిళల భద్రత పట్ల జిల్లాలో కోదాడ సూర్యపేట డివిజన్లో పరిధిలో రెండు షీ టీం బృందాలు పనిచేస్తున్నాయి ఈ బృందాల ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 268 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 58 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది 32 కేసులు నమోదు చేసి 8 క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగింది, అలాగే వేధింపులకు గురైన బాల బాలికలు మహిళలకు ఒకే చోట నైతిక ధైర్యము వైద్య సహాయము న్యాయసాహాము ఆర్థిక సాయం సలహాలు కల్పించడం కోసం జిల్లా కేంద్రంలో పోలీసు మహిళ భరోసా సెంటర్ కృషి చేస్తుంది. మహిళా వేధింపులకు సంబంధించి 2024 సంవత్సరంలో 366 గృహహింస కేసులు నమోదవుగా 2025 సంవత్సరంలో 338 కేసులు నమోదయ్యాయి, 2024 సంవత్సరంలో మహిళా సంబందించిన నేరాలు 557 కేసులను నమోదు అవగా, ఈ సంవత్సరం 14 శాతం నేరాలు తగ్గి 489 కేసులు నమోదయ్యాయి. మహిళల పట్ల బాలికల పట్ల గౌరవంగా ఉండాలని విస్తృతంగా అవగాహన కల్పించడం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యాసంస్థల్లో బాల బాలికలకు అవగాహన కల్పిస్తున్నాము.రాబోవు రోజుల్లో కూడా పోలీస్ శాఖ ప్రజలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తుందని నమ్మకంతో పనిచేస్తామని అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని కోరుకుంటున్నాము పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు.కార్యక్రమంలో ఎస్పీ గారు వెంట అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి డిఎస్పీలు ప్రసన్నకుమార్ శ్రీనివాస్ రెడ్డి, సిఐలు వెంకటయ్య నాగేశ్వరరావు రాజశేఖర్, చరమంద రాజు, శివశంకర్, బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

# టిప్పు సుల్తాన్ మనసు మార్చిన 'మధురంతేశ్వర' గణేశుడు!
## ఒక్కసారి దర్శిస్తే చాలు పెళ్లి పక్కా!

హిందూ సంప్రదాయం ప్రకారం వినాయకుని పూజించకుండా ఏ పనిని మొదలు పెట్టరు. విఘ్నాలను పోగొట్టే వినాయకుని ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. స్వయంభువుగా గణపతి కొలువైన మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఆలయ విశేషాలను ఈ కథనంలో తెలుసుకుందాం.

**రోజురోజుకు పెరిగే మధురంతేశ్వర సిద్ధి వినాయకుడు**
వినాయకుని విశిష్ట ఆలయాల్లో కేరళ కాసర్ గోడ్ జిల్లా మద్దూర్‌లోని మధురంతేశ్వర సిద్ధి వినాయక ఆలయం ఒకటి. మధుర వాహిని నదీతీరంలో ప్రకృతి రమణీయత మధ్య కొలువు దీరిన ఈ గణపతి దర్శనానికి దేశం నలుమూలల నుంచి భక్తులు బారులు తీరుతారు. ఈ ఆలయంలో గణపతి రోజురోజుకు పెరుగుతాడని అంటారు. ఒకానొక సమయంలో ఆలయంలోని గర్భగుడి దక్షిణ గోడపై ఒక బాలుడు గణపతి చిత్రాన్ని గీశాడు. రోజురోజుకూ ఆ చిత్రం పెరుగుతూ ఉండడం వల్ల ఈ గణపతిని "బొడ్డజ్జ" లేదా "బొడ్డ గణేశుడు" అని వ్యవహరిస్తారు.

**పరమశివుడు ప్రధాన దైవం**
మధురు ఆలయంలో ప్రధాన దైవం పరమ శివుడు. ఈ ఆలయంలో కొలువైన వినాయకుడు మధురంతేశ్వర స్వామిగా పూజలందుకుంటాడు గర్భగుడిలో గజముఖుని ప్రక్కనే జగన్మాత పార్వతీదేవి కూడా కొలువై కుమారుడితో సమానంగా నిత్య పూజలు అభిషేకాలు అందుకుంటుంది.

**మిగిలిన వాటికంటే భిన్నంగా**
మద్దూరు మహాగణపతి ఆలయం మిగతా ఆలయాలు కంటే భిన్నంగా కనిపిస్తుంది మూడు చుట్టులుగా ఉన్న ప్రాకారం రూపంలో నెలకొన్న



ఈ ఆలయం ఏనుగు వెనక భాగం వలే ఉంటుంది.

**ఆలయ స్థల పురాణం**
ఒక్క నొక్కప్పుడు మధురవాహిని నదీతీరంలో మధురు అనే మహిళ నీటి కోసం వెళ్లినప్పుడు గణపతి ఆమె ఎదుట సాక్షాత్కరించి అక్కడే విగ్రహంగా మారిపోతాడు. వెంటనే ఆ మహిళ ఆ విషయాన్ని గ్రామస్థులకు తెలియజేసి వారి సహాయంతో స్వామి మూర్తిని నది ఒడ్డునే ఉన్న శివాలయం లోకి చేర్చి అక్కడే ప్రతిష్ఠింపజేస్తుంది. గణపతి మధురుకు దర్శనమిచ్చి ఆమె సహాయంతోనే అక్కడ వెలసిన కారణంగా ఆమె పేరు మీద ఈ ఆలయం మద్దూరు ఆలయంగా ప్రసిద్ధి చెందింది.

**బావినీళ్లు తగి మనసు మార్చుకున్న టిప్పు సుల్తాన్**
ఒకసారి టిప్పు సుల్తాన్ ఈ ఆలయాన్ని ధ్వంసం చేయాలని దండెత్తి వస్తాడు. ఆ సమయంలో టిప్పు సుల్తాన్‌కు దాహం వేసి ఆలయ ప్రాంగణంలోని బావి నీళ్లను తాగుతాడు. గణపతి మహాత్యంతో బావి నీళ్లను తాగిన తర్వాత టిప్పు సుల్తాన్ మనసు మార్చుకొని దాడిని విరమించుకొని స్వామిని భక్తితో కొలిచి అక్కడ నుంచి వెళ్లిపోయినట్టు స్థల పురాణం ద్వారా మనకు తెలుస్తోంది.

**అప్పాల ప్రీతి గణపతి**
ఈ ఆలయంలో మహాగణపతికి కేరళ సాంప్రదాయ వంటకమైన అప్పాన్నే నైవేద్యంగా పెడతారు.అదే భక్తులకు ప్రసాదంగా పంచి పెడతారు. గర్భాలయంలో గణపతికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సేవలను ఘనంగా నిర్వహిస్తారు.

**సహస్ర అప్ప పూజ**
ఈ ఆలయంలో గణపతికి విశేషంగా జరిగే సహస్ర అప్ప పూజలో భాగంగా నెయ్యి అప్పాలతో ప్రతిరోజు పూజలు జరిపించడం విశేషం అలాగే మూడ అప్పం పేరుతో మరో పూజా కార్యక్రమం కూడా జరుగుతుంది. అందులో భాగంగా స్వామి వారికి ఏ అలంకారం లేకుండా విగ్రహాన్ని అప్పాలతో కప్పేసి పూజాదికాలు నిర్వహిస్తారు. అలాగే ఇక్కడ మాసంలో వచ్చే రెండు చవితి రోజుల్లోనూ, వినాయక చవితి రోజు విశేష పూజలు ఘనంగా నిర్వహిస్తారు

**ఇతర ఉపాలయాలు**
ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి వీరభద్రుడు పాటు గణపతి సోదరులైన అయ్యప్ప సుబ్రహ్మణ్యస్వామి కూడా కొలువుదీరి ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో చెక్క మీద రామాయణ మహాభారత ఘట్టాలని తలపించే శిల్పాలు చెక్కి ఉండడం చూడవచ్చు.


**దర్శనఫలం**
మధురంతేశ్వర సిద్ధి వినాయకుని ఒకసారి దర్శించుకుంటే చేపట్టిన పనుల్లో విఘ్నాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే వివాహం ఆలస్యం అవుతున్నా, ఇంటి నిర్మాణంలో జాప్యం జరుగుతున్నా మద్దూరు గణపతిని దర్శించుకుంటే విఘ్నాలు తొలగిపోతాయని నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయాన్ని మనం కూడా దర్శించుకుందాం. విఘ్నాలను తొలగించుకుందాం.

# భావనారాయణుడి గుడి కథ తెలుసా?
## మీరెప్పుడైనా వెళ్లారా?

మనదేశంలో అబ్బుర పరిచే అనేక ఆలయాలు ఉన్నాయి.ఆ ఆలయాలతో ముడిపడి ఉన్న వాస్తవ కథనాలు ఔరా! అనిపిస్తాయి.ఇలాంటి ఆలయాలను దర్శించడం మన పూర్వజన్మ సుకృతంగా భావించవచ్చు.భక్తుని కోసం భగవంతుడు భూమిపైకి వచ్చిన ఉదంతాలు ఎన్నో పురాణాలలో ఉన్నాయి. భగవంతుడు భక్తుని కోసం సాక్ష్యం చెప్పడానికి వచ్చిన ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**పంచ భావనారాయణస్వామి క్షేత్రాలలో ఒకటి**
ఆంధ్రప్రదేశ్‌లో పంచ భావనారాయణ క్షేత్రాలు ఉన్నాయి. అవి వరుసగా పొన్నూరు, సర్పవరం, బాపట్ల,భావదేవరపల్లి,పట్టసం.వీటిలో పొన్నూరులో భావనారాయణ స్వామి ఆలయం ప్రఖ్యాతి చెందినది. 'పొన్నూరు'లో వెలసిన స్వామి 'సాక్షి' భావనారాయణ స్వామిగా పూజాభిషేకాలు అందుకుంటున్నాడు.

**భావనారాయణ స్వామి ఆలయం ఎక్కడుంది?**
ఆంధ్రప్రదేశ్?లోని గుంటూరు పట్టణానికి 28 కిలోమీటర్ల దూరంలో పొన్నూరు ఉంది. పొన్నూరు అనే పదం 'పొన్, ఊరు' అనే రెండు పదాల కలయిక వల్ల వచ్చింది. 'పొన్' అంటే బంగారం అని 'ఊరు' అంటే గ్రామం అని అర్థం.అందుకే ఈ గ్రామాన్ని బంగారు గ్రామం,



స్వర్ణపురి పేర్లతో కూడా పిలుస్తారు. ఇక్కడ భావనారాయణ స్వామి, సాక్షి భావనారాయణ స్వామిగా మారడం వెనుక ఓ ఆసక్తి కరమైన కథనం ఉంది. అదేమిటో తెలుసుకుందాం.

**సంతానం కోసం కాశి దర్శించిన కేశవయ్య**
పూర్వం పొన్నూరులో కేశవశర్మ అనే వ్యక్తి ఉండేవాడు.అతనికి సంతానం లేదు.దీంతో సంతానం కోసం అనేక పుణ్యక్షేత్రాలను సందర్శించేవాడు.ఈ యాత్రల్లో తన కుటుంబ సభ్యులతో పాటు మేనల్లుడైన గోవిందుడిని కూడా వెంట బెట్టుకొని వెళ్లేవాడు.ఈ క్రమంలోనే కేశవయ్య కాశీని సందర్శించి అక్కడ నారాయణుడి దేవాలయంలో తనకు సంతాన ప్రాప్తి కలిగించాలని వేడుకొన్నాడు.

**గోవిందుని కోరిక**
అదే సమయంలో అక్కడే ఉన్న కేశవశర్మ మేనల్లుడు గోవిందుడు ఈసారి నీకు ఆడపిల్ల ఖచ్చితంగా కలుగుతుంది. అలా జరిగితే తనకు ఇచ్చి వివాహం చేయాల్సిందిగా కోరాడు. ఇందుకు కేశవశర్మ సరేనన్నాడు. ఇలా కొంత కాలం గడిచింది. నారాయణుడి అనుగ్రహంతో కేశవశర్మ దంపతులకు పండంటి ఆడపిల్ల పుట్టింది. ఆమెకు అక్క లక్ష్మి అని పేరుపెట్టాడు. ఆమెకు యుక్త వయసు కూడా వచ్చింది.

**ఇచ్చిన మాట తప్పిన కేశవశర్మ**
గోవిందుడు పుట్టుకతో గూనివాడు. అందుచేత గూనివాడైన గోవిందుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేయాడనికి కేశవయ్య నిరాకరించాడు. తనకి ఇచ్చి పెళ్లి చేస్తానని భావనారాయణ స్వామి సాక్షిగా మాట ఇచ్చిన విషయాన్ని గోవింద శర్మ గుర్తుచేస్తాడు. గోవింద శర్మకి పిల్లను ఇవ్వడం ఇష్టం లేని కేశవ శర్మ, తప్పించుకోవడం కోసం భావనారాయణ స్వామి నే సాక్ష్యంగా తీసుకురమ్మని అంటాడు.

**నారాయణుని సాక్ష్యం చెప్పమని వేడుకున్న గోవిందుడు**
దీంతో గోవిందుడు కాశీలోని నారాయణుడిని దేవాలయం వద్దకు వెళ్లి స్వామి ముందు తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకొని బాధ పడ్డాడు. "నీ సమక్షంలోనే కేశవయ్య తనకు

### ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్తిపరమైన దర్యాప్తు,
# సమర్థవంతమైన అభియోగాలే ఈ ఫలితాలకు ప్రధాన కారణం

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , ఐపీఎస్



**టుడే తెలంగాణ న్యూస్ (నల్గొండ)**
నల్గొండ జిల్లా పోలీసు శాఖ 2025 సంవత్సరంలో నేర నియంత్రణ, ప్రజల భద్రత, మహిళలు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ, ఆస్తి నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నిర్మూలన, రోడ్డు భద్రత, యువత సాధికారత, పోలీస్ సంక్షేమం వంటి అనేక కీలక రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్తిపరమైన దర్యాప్తు, సమర్థవంతమైన అభియోగాలే ఈ ఫలితాలకు ప్రధాన కారణమని ఎస్పీ పేర్కొన్నారు.

**నేరాల నియంత్రణ గణనీయమైన తగ్గుదల**
2024తో పోలిస్తే 2025లో నల్గొండ జిల్లాలో మొత్తం నేరాలు 8,834 నుండి 8,493కి తగ్గాయి.తీవ్రమైన నేరాలు 221 నుండి 169కి తగ్గడం విశేషమని ఎస్పీ తెలిపారు.

**ప్రత్యేకంగా లాభం కోసం జరిగే హత్యలు - సున్నా దోపిడీలు - సున్నా**
హత్యలు, అత్యాచారాలు, చోరీలు, మోసాలు వంటి ప్రధాన నేరాల్లో స్పష్టమైన తగ్గుదల నమోదైంది.
ఇది నివారణాత్మక పోలీసింగ్, గస్తీ, నిఘా చర్యలు సమర్థంగా అమలవుతున్నదానికి నిదర్శనమని ఎస్పీ తెలిపారు.

**శిక్షల అమల్లో 103% వృద్ధి**
నేరాల నియంత్రణతో పాటు న్యాయసేవల అందించడంలో జిల్లా పోలీసు శాఖ దృఢమైన కట్టుబాటుతో పనిచేస్తోందని పేర్కొన్నారు.2025 జనవరి నుంచి డిసెంబర్ 20 వరకు:
ఘోర నేరాల కేసుల్లో
రెండు మరణ శిక్షలు,జీవిత ఖైదు సహా మొత్తం 132 దోషసిద్ధులు సాధించారు.
2024తో పోలిస్తే శిక్షల శాతం 103% పెరిగింది.ఫోరెన్సిక్, డిజిటల్ ఆధారాల సమర్థ వినియోగం, ప్రాసిక్యూషన్ విభాగంతో సమన్వయం వల్ల నాణ్యమైన శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు.
ఆస్తి నేరాల్లో భారీ తగ్గుదల గుర్తింపు శాతం పెరుగుదల2025లో ఆస్తి నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు శాఖ గణనీయమైన పురోగతి సాధించింది.

**ఆస్తి నేరాల కేసులు**
2024లో 700 2025లో 637
ఆస్తి నష్టం విలువ
15.17 కోట్లు 5.28 కోట్లు
ఆస్తి రికవరీ
5.53 కోట్లు 3.33 కోట్లు
ఆస్తి నేరాల గుర్తింపు శాతం
36.47% నుండి 63.08%కు పెరుగుదల
మొత్తం కేసుల గుర్తింపు శాతం
64.57% నుండి 69.07%కు పెరుగుదల
ఈ గణాంకాలు జిల్లా పోలీసుల దర్యాప్తు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఎస్పీ తెలిపారు.

**సైబర్ నేరాల నియంత్రణ**
సైబర్ నేరాల వల్ల బాధితులు కోల్పోయిన మొత్తం:2024లో 16.31 కోట్లు
2025లో 4.62 కోట్లు



అవగాహననే ప్రధాన ఆయుధంగా భావించి:
డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో D4C (District Cyber Crime Coordination Centre) ఏర్పాటు
VPO వ్యవస్థ ద్వారా గ్రామాలు, పట్టణాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు
దీని వల్ల సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం పెరిగిందని ఎస్పీ తెలిపారు.

**లోక్ అదాలత్**
లోక్ అదాలత్ ద్వారా 49,943 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

**మత్తు పదార్థాల రహిత జిల్లా లక్ష్యం**
నల్గొండ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ 24 గంటల నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని ఎస్పీ తెలిపారు.
డ్రగ్ పెడ్లర్లు, సరఫరాదారులపై కఠిన చర్యలు
53 మందిని అరెస్ట్
304.756 కిలోల గంజాయి స్వాధీనం
వినియోగదారులను గుర్తించి, మనోవిజ్ఞాన నిపుణుల సహాయంతో తల్లిదండ్రులతో కలిసి కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.

**ప్రాజెక్ట్ 'శుద్ధి'**
బాలల దినోత్సవం%-%2025 సందర్భంగా ప్రారంభించిన "ప్రాజెక్ట్ శుద్ధి" ద్వారా:
పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు
గంజాయి సహా మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన
చిన్న వయసులోనే "మత్తుమందుల రహిత జీవితం" వైపు యువతను ప్రోత్సహించడమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

**రోడ్డు భద్రత ప్రత్యేక చర్యలు**
జాతీయ, రాష్ట్ర రహదారులపై క్రమం తప్పకుండా హైవే పెట్రోలింగ్
ప్రమాదాలు తరచుగా జరిగే 109 గ్రామాల గుర్తింపు ఇప్పటివరకు 91 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు పూర్తి
కౌన్సెలింగ్ శిక్షణడ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 4,832 మందికి కౌన్సెలింగ్
పాఠశాలలు, కళాశాలల్లో 420 మంది విద్యార్థులకు అవగాహన

**బ్లాక్ స్పాట్లు**
2024తో పోలిస్తే 2025లో 11 బ్లాక్ స్పాట్లు తగ్గింపుప్రస్తుతం మొత్తం 30 బ్లాక్ స్పాట్లు
ప్రత్యేక డ్రైవ్‌లు నాకాబందీలు
MV Act కేసులు: 54,999 పెరుగుదల
జరిమానా వసూలు: 14,58,710 పెరుగుదల
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు: 10,117 పెరుగుదల
డయల్-100 స్పందన
2024: 55,184 కాల్స్
2025: 53,203 కాల్స్
రెండు సంవత్సరాల్లోనూ 100% స్పందన
సగటు స్పందన సమయం: 4 నిమిషాలు 5 సెకన్లు

**మహిళలు పిల్లల భద్రత**
షీటీమ్స్ ద్వారా అవగాహన, కౌన్సెలింగ్, అరెస్టులుమహిళా భరోసా కేంద్రం ద్వారా బాధితులకు న్యాయం పరిహారం
ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ ద్వారా 205 మంది పిల్లల రక్షణ

**యువ తేజం**
గ్రామీణ యువత సాధికారత లక్ష్యంగా:
జిల్లా వ్యాప్తంగా కబడ్డీ పోటీలు
05-04-2025 న మెగా జాబ్ మేళా
6,497 మంది నమోదు
3,300 మందికి ఉద్యోగాలు
తెలంగాణలో తొలి పోలీస్ క్రెచ్
సెప్టెంబర్ 2025లో:
రూ.8 లక్షల వ్యయంతో
తెలంగాణలోనే తొలి పోలీస్ క్రెచ్ నల్గొండలో ప్రారంభంSHE LEADS - Nalgonda Believesకార్యక్రమంలో భాగం
మహిళా పోలీసులకు పూర్తి ఫీల్డ్ బాధ్యతలు
ఆగస్టు 2025 నుంచి:
రాత్రి పేట్రోలింగ్ వాహన తనిఖీలు
డ్రంక్ అండ్ డ్రైవ్ అనేరస్థల పరిశీలన
సైబర్ క్రైమ్ పిటిషన్ విచారణల్లో మహిళా పోలీసులు సమర్థంగా విధులు నిర్వహిస్తున్నారు.
పోలీస్ సిబ్బందికి మెగా మెడికల్ హెల్త్ క్యాంప్
సుమారు 2,000 మంది పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు

**ఉచిత వైద్య పరీక్షలు, మందులు**
అపోలో, రెనోవా, మెడికోవర్, MA, GGHనల్గొండ వైద్యుల సహకారం.దూర గ్రామాల్లో వైద్య శిబిరాలు చట్ట అవగాహన చందంపేట మండలం పొలెపల్లి గ్రామంలో:సుమారు 1,500 మంది లబ్ధి పొందారు

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దుకు నిరాకరించిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబర్ 24:** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ




నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ వార్నింగ్

**కరీంనగర్, డిసెంబర్ 24:** గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు



చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# మేడారంలో నూతన గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు గోవిందరాజు

**ములుగు :** ములుగు జిల్లాలోని మేడారంలో నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు పునఃప్ర తిష్ఠించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకు ండా పటిష్ఠంగా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతో పాటు హాజరై పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివాసీ సంప్రదా యాలకు అనుగుణంగా : మేడారం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల పునఃప్రతిష్టాపన జరగింది. ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ కార్యక్ర మాన్ని చేశారు. రహస్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. దీంతో ఇవాళ మేడారంలో భక్తులకు వన దేవతల దర్శనా లు నిలిపివేశారు. దర్శనాలకు వచ్చే భక్తులు ఒకరోజు వాయిదా వేసుకోవాలని ఈవో విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. మేడారంలో నూతన గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజు "ఆదివాసీ జీవన విధానం, సమ్మక్క–సారలమ్మ చరిత్ర. మా అస్థిత్వాలు ఇవన్నీ కూడా శిలలపై చెక్కడం జరిగింది. దీని వల్ల భవిష్యత్తులో



మా అస్థిత్వాన్ని ఎవరు ఆక్రమణ చేయకుండా ఇవన్నీ ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులను సీఎం రేవంత్? రెడ్డి గారు ఒక యజ్ఞంలా చేస్తున్నారు. కొంతమందికి ఇవన్నీ నచ్చక మా దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అది తప్పు. ప్రకృతి ఎంత బలంగా ఉంటుందో మా దేవుళ్ల ఆశీర్వా దాలు అలాంటివి" –సీతక్క, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రివే ఎడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరను ఈసారి సరికొత్త రూపుతో వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఉపక్రమించింది. జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి దాదాపు కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా ఉంది. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించింది. ఎన్నడూ లేనివిధంగా భారీగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. వనదేవతల గద్దెల విస్తరణ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ పనులకే రూ.101 కోట్ల నిధులను ఖర్చు చేస్తోంది. పునర్నిర్మాణంలో ప్రత్యేకతలెన్నో : ఆలయంలో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా పూర్తిగా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఆకర్షణీయంగా ఉండనుంది. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు. గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున భారీ ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను సమ్మక్క–సారలమ్మ గద్దెలు ఉండే వరుసలోకి మార్చారు. భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేలా సౌకర్యంగా ఉండేలా ఈ ఏర్పాటు చేస్తున్నారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో పనులను చేస్తున్నారు. ఆలయం ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే విధంగా 59 బొమ్మలు చెక్కారు. వన దేవత సమ్మక్కది రాయి బందానీ 5వ గొట్టు వంశం. వీరి ఇంటి దైవమైన ఒక కొమ్ము ఉండే దుప్పి రెండువైపులా అడవి దున్న కొమ్ములు, నెమలి ఈకలను స్వాగత తోరణానికి అగ్రభాగాన చెక్కారు. మిగతా శిలలపై 3, 4, 5, 6, 7, గొట్టుల వంశీయుల చరిత్ర, వారు పూజించిన జంతువులు, జీవనశైలిని స్పష్టంగా తెలిపే చిత్రాలను చెక్కారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ ఆధారాలు

**హైదరాబాద్, డిసెంబర్ 24:** ఫోన్ టాపింగ్ కేసులో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఆధారంగా ఒక పెన్ డ్రైవ్ మారడంతో దానిపైనే ఇప్పుడు ప్రత్యేక దర్యాప్తు బృందం ) విచారణ మొత్తం కేంద్రీకృతమైంది. ఫోన్ టాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక డేటా ఈ పెన్ డ్రైవ్‌లో ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో కేసు మరింత కీలక దశకు చేరుకుంది. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన వివరాలను ఈ పెన్ డ్రైవ్‌లో స్టోర్ చేసినట్లు సిట్ ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ పెన్ డ్రైవ్‌లో వందల సంఖ్యలో ఫోన్ నంబర్లు ఉండటంతో పాటు, వాటికి సంబంధించిన పూర్తి ప్రొఫైల్స్ కూడా భద్రపరచినట్టు అధికారులు గుర్తించారు. పెన్ డ్రైవ్‌లో రాజకీయ నేతలు, ప్రముఖ జర్నలిస్టులు, అలాగే హైకోర్టు న్యాయమూర్తులకు సంబంధించిన ఫోన్ నంబర్లు, ప్రొఫైల్స్ ఉన్నట్టు సిట్‌కు స్పష్టమైన ఆధారాలు లభించాయి. ఈ డేటా ఆధారంగానే ఎవరి ఫోన్లు టాపింగ్‌కు గురయ్యాయనే విషయాన్ని



సిట్ గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ పెన్ డ్రైవ్‌లో ఉన్న సమాచారాన్ని ప్రభాకర్ రావు ముందుంచి, సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. టాపింగ్ ఎలా జరిగింది, ఎవరి ఆదేశాల మేరకు ఈ డేటా సేకరించబడిందన్న అంశాలపై లోతైన ప్రశ్నలు వేస్తున్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు టీమ్ ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన అనేక ఆధారాలను నాశనం చేసినప్పటికీ, ఈ పెన్ డ్రైవ్‌ను మాత్రం సిట్ స్వాధీనం చేసుకోవడం కేసులో కీలక పరిణామంగా మారింది. కేసును నిరూపించేందుకు ఈ పెన్ డ్రైవ్ బలమైన సాక్ష్యంగా ఉపయోగపడుతుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. మూడు రోజుల పాటు ప్రభాకర్ రావు విచారించి, అతని నుంచి పూర్తి వివరాలు, స్పష్టమైన వివరణలను సేకరించేందుకు సిట్ సిద్ధమైంది. ఈ పెన్ డ్రైవ్ ఆధారంగా ఫోన్ టాపింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# నాచారం పరిసరాల్లో గుప్పుమంటున్న గంజాయి

**హైదరాబాద్:** నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్, నాచారం పరిసర ప్రాంతాలలో కొంతకాలంగా గంజాయి గుప్పుమంటోంది. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ భవిష్యత్‌ను కోల్పోతున్నారు. దీనిని అరికట్టేందుకు పోలీసులు ఎన్ని రకాలుగా చర్యలు చేపట్టినా ఆగడం లేదు. నూతన సంవత్సరం సమీపిస్తున్న వేళ పోలీసుల కళ్లు గప్పి గంజాయిని విక్రయించేందుకు విక్రయదారులు సిద్ధమవుతున్నారు. గుట్టుగా జరిగే గంజాయి విక్రయాలను ఎలా కట్టడి చేయాలనేది పోలీసులకు సవాలుగా మారనుంది బతుకుదెరువు నిమిత్తం బిహార్, రాజస్థాన్, జార?ండ్ రాష్ట్రాల నుంచి వందల సంఖ్యలో యువత హైద్రాబాద్‌కు వలసవచ్చి మల్లాపూర్, గోకుల్‌నగర్, చాణక్యపురి కాలనీ, నాచారం, కార్తికేయ నగర్, బాబానగర్ పరిసర ప్రాంతాలలో ఉంటున్నారు. పలు కంపనీలలో లేబర్‌లుగా, అడ్డా కార్మికులుగా పని చేస్తూ కొందరు అక్రమ గంజా విక్రయాలకు పాల్పడుతున్నారు. తమ



స్వస్థలం నుంచి అక్రమ మార్గంలో వెంట తెచ్చిన గంజాయిని ఇక్కడి యువతకు గుట్టుగా విక్రయించి సొమ్ము చేసుకుంటు న్నారు. గతంలో గంజాయిని విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. గంజాయి సేవించేందుకు ఆకతాయిలు నాచారం, మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లోని నిర్మానుష ప్రదేశాలను, చెరువు కట్టలను ఎంపిక చేసుకుంటున్నా రు. గంజాయి సేవించిన తర్వాత సైకోలుగా మారి వికృత చేష్టలతో స్థానికులను బెంబేలెత్తిస్తున్నారు. గంజాయి మత్తులో ఇష్టారీతిన రోడ్లపై వాహనాలను నడిపిస్తూ, ఇదేంటని ప్రశ్నించిన తోటి వాహనదారులపైనే రాళ్లతో దాడులు చేస్తున్నారు. విక్రయిస్తే కఠిన చర్యలుగంజాయిని అక్రమంగా విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. రిపీటెడ్ నేరస్థులపై పీడీ యాక్టుతో పాటు, గాంజా సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తాం. విక్రయదారులతో పాటు, సేవించే వారిని కూడా అరెస్టు చేసి చట్టపరంగా శిక్షిస్తాం. పాత నేరస్థులపై నిఘా పెట్టడంతో పాటు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ వాహనాలను తనిఖీలు చేస్తున్నాం. నూతన సంవత్సరం వేళ తల్లిదండ్రులు తమ పిల్లలను ఇష్టారీతిన వదిలేయకుండా వారి పై నిఘా వేసి ఉంచాలి. పరిసర ప్రాంతాల్లో గంజాయి క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

# నేను కాంగ్రెస్‌లోనే ఉన్నా ఎట్టకేలకు ఒప్పుకున్న దానం నాగేందర్



**హైదరాబాద్ :** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒప్పుకున్నా రు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని తెలిపారు. నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుందని దానం నాగేందర్ అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లలో గెలుస్తాయని పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అంతా ప్రచారం చేస్తానని.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# సృష్టి' కేసులో అరెస్టై బెయిల్?పై వచ్చారు - చిన్నారులను విక్రయిస్తూ అడ్డంగా బుక్కయ్యారు

**హైదరాబాద్:** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితిరాజ్ మీడియా సమావేశంలో తెలిపారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారని అన్నారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముఠాలో స ృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించామన్నారు. స ృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారని చెప్పారు. ఒక్కో చిన్నారిని రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ రితురాజ్? తెలిపారు."ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న పిల్లలను శిశువిహార్‌కు తరలించాం. మియాపూర్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్నాం. అహ్మదాబాద్‌లోని పేద కుటుంబాల, బలహీనవర్గాలకు చెందిన పిల్లల అక్రమ రవాణా చేస్తున్నారు. పిల్లలను లక్ష్మీ, హర్ష రాయ్ అనే వ్యక్తులు అక్రమ రవాణా చేశారు. గోపాలపురం పరిధిలో 13 కేసులు నమోదయ్యాయి. ఐవీఎఫ్ కేంద్రాలతో ఈ నిందితులకు సంబంధాలున్నాయి. సరోగసీ కోసం మహిళలను నిందితులు సమకూర్చేవారు. 11 మంది నిందితులను రిమాండ్‌కు తరలిస్తాం" –రితిరాజ్?, మాదాపూర్ డీసీపీ



# సీపీ సజ్జనార్ వార్నింగ్ హద్దుమీరితే సంతోషం చెడుద్ది మరి

**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేడుకల్లో నిర్వాహకులు, వినియోగదారులు హద్దుమీరినా, రూల్స్ అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హైదరా బాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. కొత్త సంవత్సరంలో సంతోషం లేకుండా పోతుందని అన్నారు. ఈవెంట్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి, విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈవెంట్స్ జరిగే ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. పార్టీల నిర్వహణకు పోలీస్ అనుమతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో సౌండ్స్ సిస్టం, లౌడ్ స్పీకర్ రాత్రి 10:00కి క్లోజ్ చేయాలన్నారు. 15 షీటీమ్స్ బృందాలను మఫ్టీలో రంగంలోకి దింపుతామన్నారు. రాత్రి 9 గంటల నుంచే..డిసెంబరు–31 అర్ధరాత్రి ఎక్కడిక్కడ డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు. అన్ని ప్రాంతాల్లోనూ చెక్‌పోస్టులు పెడుతున్నామన్నారు. రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్నారు.



# రీజనల్ రింగ్ రోడ్ నిర్వాసిత రైతుల సమస్యలపై ఎమ్మెల్సీ కవిత పోరాటం




**భువనగిరి డిసెంబర్ 24:** రీజనల్ రింగ్ రోడ్ (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు నిర్వాసిత రైతుల సమస్యలపై ఎమ్మెల్సీ కవిత గట్టిగా స్పందించారు. రాయిగిరి, తిమ్మాపురం, బస్వాపూర్ వంటి ప్రాంతాల రైతులతో కలిసి మాట్లాడిన కవిత, ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో చిన్న రిజర్వాయర్‌ను పెద్దదిగా మార్చి రైతుల భూములు లాగేసుకున్నారని ఆరోపించారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం (భువనగిరి)లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు స్పందించారు. పరిహారం రాలేదని ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు.'ట్రిపుల్ ఆర్ రైతులకు అండగా ఉండి, సమస్యలు పరిష్కరించేందుకు అందరం కలిసి ఉద్యమిద్దాం' అని కవిత పిలుపునిచ్చారు. జనవరి 4న 8 జిల్లాల నిర్వాసిత రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఆసుపత్రుల్లో వైద్య సేవలు, చికిత్స నాణ్యతపై కూడా అధికారులను ప్రశ్నించి కవిత సమాచారం సేకరించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఉన్నట్లుండి అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకున్న జగన్



**పులివెందుల :** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వైఎస్ జగన్ జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో వైద్యుల సూచన మేరకు బుధవారం రోజు పాల్గొనాల్సిన అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఎక్స్ వేదికగా వైసీపీ ట్వీట్ చేసింది. మరోవైపు వైఎస్ జగన్ ప్రస్తుతం పులివెందుల పర్యటనలో ఉన్నారు.ఈ పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం.. వైఎస్ జగన్ బుధవారం రోజున ఇడుపులపాయలో జరిగే ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే బుధవారం మధ్యాహ్నం నుంచి పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించాల్సి ఉంది. అయితే వైఎస్ జగన్ జ్వరం బారిన పడటంతో ఈ కార్యక్రమాలను అన్నింటినీ రద్దు చేసుకున్నారు. మరోవైపు క్రిస్మస్ సందర్భంగా గురువారం రోజున పులివెందుల చర్చిలో జరిగే ప్రార్థనలకు వైఎస్ జగన్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.పులివెందుల పర్యటనలో భాగంగా మంగళవారం రోజున వైఎస్ జగన్.. కార్యకర్తలు, ప్రజలతో సమావేశమయ్యారు. మంగళవారం సాయంత్రానికి పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్‌కు.. వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పేరుపేరునా అందరినీ పలకరించిన వైఎస్ జగన్.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# 20 నెలల్లో ఎయిర్‌పోర్టు రేంజులో



**విశాఖపట్నం :** కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో పలు రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారుతున్నాయి. అమ ృత్ భారత స్టేషన్లల్ల పథకం కింద ఏపీలో సుమారుగా 70కి పైగా రైల్వేస్టేషన్లల్లో అభివ ృద్ధి పనులు చేపడుతున్నారు. అలాగే ప్రయాణికుల రద్దీ, రైళ్ల రాకపోకలు వంటి అవసరాలను ద ృష్టిలో పెట్టుకుని మరికొన్ని రైల్వే స్టేషన్లను కూడా అభివ ృద్ధి చేస్తున్నారు. ఈ క్రమంలోనే విశాఖ రైల్వే స్టేషన్ కొత్త రూపు సంతరించుకోనుంది. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్ పోర్టు రేంజులో అభివ ృద్ధి చేసేందుకు రైల్వే శాఖ.. పునరాభివ ృద్ధి ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు పనులపై విశాఖ ఎంపీ భరత్ బుధవారం సమీక్ష నిర్వహించారు. వాల్తేరు రైల్వే డివిజన్ అధికారులతో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివ ృద్ధి పనులను ఎంపీ భరత్ పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన భరత్.. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. రూ. 500 కోట్ల వ్యయంతో విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివ ృద్ధి ప్రాజెక్టు పనులను చేపట్టినట్లు ఎంపీ భరత్ వెల్లడించారు. వివిధ కారణాలతో ఈ పనులు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని.. ప్రస్తుతం విశాఖ రైల్వే స్టేషన్ పునరాభివ ృద్ధి ప్రాజెక్టు పనులలో వేగం పెరిగిందన్నారు. 20 నెలల్లో ఈ పనులు పూర్తి చేస్తామని ఎంపీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పునరాభివ ృద్ధి ప్రాజెక్టు పనులలో భాగంగా విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫామ్‌ల ఆధునికీకరణ, పశ్చి రైల్వే గేట్ పనులు చేపడుతున్నట్లు ఎంపీ భరత్ వివరించారు.

# తిరుమలలో వారికి అరగంటలో దర్శనం పూర్తి



**తిరుమల :** శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుం టారు. టీటీడీ ఆన్‌లైన్ కోటా, శ్రీవాణి ట్రస్ట్, , శ్రీవారి ఆర్జిత సేవలు ఇలా టికెట్లను అందుబాటులో ఉంచుతుంది. అంతేకాదు వ ృద్ధులు, దివ్యాంగుల కోసం కూడా ప్రతి నెలా కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. అయితే సోషల్ మీడియా వేదికగా ఓ ప్రచారం జరుగుతోంది.. అందులో టీటీడీ కొత్తగా వ ృద్ధుల కోసం ఉచిత దర్శన పథకం ప్రారంభించినట్లుగా ఓ మెసేజ్ వైరల్ అవుతోంది. ఇది నిజం అనుకుని చాలామంది నమ్మేశారు.. అయితే ఈ అంశంపై టీటీడీ క్లారిటీ ఇచ్చింది.' వ ృద్ధుల కోసం ఉచిత తిరుపతి బాలాజీ దర్శన పథకం ప్రారంభం. తిరుపతిలో వ ృద్ధుల కోసం ఉచితంగా బాలాజీ దర్శన పథకం ప్రారంభమయింది. సీఎం చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించారు. 65 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసు ఉన్న వ ృద్ధులు ఈ పథకానికి అర్హులు. ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు వ ృద్ధులకు ఉచితంగా స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తారు. ఎస్ 1 కౌంటర్ వద్ద ఫొటో గుర్తింపు కార్డు, వయస్సు ధ ృవీకరణ పత్రం చూపితే దర్శనానికి అనుమతిస్తారు' అని ట్వీట్‌లు చేశారు.

# కొత్తగా మరో 70 అన్న క్యాంటీన్లు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రజలకు శుభవార్త అందించింది. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు కాబోతున్నాయి. మొత్తం 70 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నారు. జనవరి 10లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి.. జనవరి 13 నుంచి 15 మధ్య ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు విజయవంతం అయ్యాయి.. ప్రజల నుంచి ఆదరణ వస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను విస్తరించాలని ప్రభుత్వం నిర?యం తీసుకుంది.గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుంది. కొత్తగా మొత్తం 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. ప్రస్తుతం పట్టణాల్లో 205 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి.. వీటిలో రోజుకు మూడు పూటలా కలిపి 2 లక్షల మందికి పైగా ప్రజలు తక్కువ ధరకే భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. ఒక్కో పూటకు కేవలం రూ.5కే రుచికరమైన ఫుడ్ అందిస్తున్నారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# సుపరిపాలన యాత్రకు విశేష స్పందన: పీవీఎన్ మాధవ్



**విజయవాడ, డిసెంబర్ 24:** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసు కుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు.ఈ యత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశార న్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు.ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటి కల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నా రన్నారు.వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపా లన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు.

# రుషికొండపై కేబినెట్ సబ్ కమిటీ మరోసారి భేటీ



**అమరావతి, డిసెంబర్ 24:** విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ ) తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు.రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.ఇదంతా వారి వల్లే: మంత్రి కందులరుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వైబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటా యని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.కాగా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ (బుధవారం) జరిగింది. సచివాల యంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీపీ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ అవినీతి ఒక్కొక్కటిగా బయటకు వస్తుంది



**అమరావతి, డిసెంబర్ 24:** జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటూ మండిపడ్డారు.టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్ధన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు.అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిసు న్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయ న్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# అనుమానం ఎంత పని చేసింది స్క్రూ డ్రైవర్‌తో భార్యను




**అనకాపల్లి, డిసెంబర్ 24:** అనుమానం పెనుభూతం అంటారు. భార్యా/భర్త మనసులో ఒక్కసారి అనుమానం అనే బీజం పడితే.. అప్పటి వరకు సజావుగా సాగిన కాపురాలు కుప్పకూలిపోతాయి. అనుమానంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతూనే ఉంటాయి. చిన్న గొడవ అయితే పర్వాలేదు.. కానీ అది చిలికి చిలికి గాలి వానగా మారితే మాత్రం పెను ఉపద్రవాలకు దారి తీసే అవకాశం ఉంటుంది. అనుమానం అనే రోగంతో కట్టుకున్న భార్యను నానా హింసలకు గురిచేస్తున్న వారు ఎందరో. మరికొందరు అయితే విచక్షణమరిచి తమ అర్ధాంగిని కడతేర్చిన ఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకపల్లి జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. కడదాగా తోడుండాల్సిన భర్తే.. భార్యను అతి కిరాతంగా హత్య చేశాడు. వివరాల్లోకి వెళితే..జిల్లాలోని ఎలమంచిలి పట్టణంలో అనుమానంతో భార్యను భర్త దారుణంగా హత్య చేశాడు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన దంపతులు బతుకుతెరువు కోసం ఎలమంచికి వచ్చారు. ఆ దంపతులు పాత ఇనుము దుకాణాన్ని లీజుకు తీసుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే భార్య తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండాన్ని గమనించిన భర్త ఆమెను మందలించాడు. ఈ విషయంపై తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరిగినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో ఫోన్‌లో మాట్లాడాటాన్ని భార్య కొనసాగించడంతో ఆగ్రహంతో ఊగిపో యిన భర్త.. ఆమెను అతి కిరాతకంగా స్క్రూ డ్రైవర్‌తో పొడిచి హత్య చేశాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానకంగా సంచలనం సృష్టిస్తోంది.

# ఏపీలో ఈ నాలుగు నగరాలకు మహర్దశ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణ.'ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివ ృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.

# సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక,



ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్తరాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన



నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011-17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకుపైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్ట్రాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి. పర్వతాల స్వరూపం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభించిన ప్రధాని ఢిల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేటరైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటేరేపటి మనతరం అంతం కావడం ఖాయం.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

## దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్

**వాషింగ్టన్,డిసెంబర్24:** హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు.విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు.హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం




వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు.చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు.హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.



# అమెరికా నార్త్‌కరోలినాలో కూలిన వ్యాపార జెట్

## విమానంలోని ఏడురుగు దుర్మరణం

**న్యూయార్క్,డిసెంబర్24:** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రంలో ఒక వ్యాపార జెట్ కూలిపోయి, విమానంలో ఉన్న ఏడుగురు మరణించారు. నాస్కర్ బృందాలు మరియు ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉపయోగించే నార్త్ కరోలినాలోని ప్రాంతీయ విమానాశ్రయంలో ఈ ప్రమాదం జరిగింది. రిటైర్డ్ నాస్కర్ డ్రైవర్ గ్రెగ్ బిఫిల్, అతని కుటుంబంతో సహా విమానంలో ఏడుగురు వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం తర్వాత విమానం పేలి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం గ్రెగ్ బిఫిల్ నడుపుతున్న కంపెనీకి రిజిస్టర్ చేయబడిన సెస్నా అ550 విమానం షార్లెట్‌కు ఉత్తరాన 72 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టేట్స్‌విల్లే ప్రాంతీయ విమానాశ్రయం నుండి బయలుదేరింది. కానీ ల్యాండ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా కూలిపోయిందని నార్త్ కరోలినా హైవే పెట్రోల్ తెలిపింది. ప్రమాదం జరిగిన సమయంలో చినుకులు, మేఘావృతమైన వాతావరణం ఉందని ంఇఇబీచిIజీబిఠIస వాతావరణ సంస్థ నివేదించింది. ఈ్గ÷తిణఠబింలిజీసI.ఇనీప పోస్ట్ చేసిన ట్రాకింగ్ డేటా ప్రకారం, విమానం ఉదయం 10 గంటల తర్వాత విమానాశ్రయం నుండి బయలుదేరింది, కానీ తిరిగి ల్యాండ్ అయ్యే ప్రయత్నంలో కూలిపోయి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంపై జాతీయ రవాణా భద్రతా బోర్డు ,ఎఫ్ఎ దర్యాప్తు ప్రారంభించాయి.

# మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

## గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు



**ములుగు,డిసెంబర్24:** మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువు దీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా.ఈ సారిగా నూతనంగా నిర్మించిన గ్దదెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవింద రాజు గ్దదెలను సమ్మక్క-సారలమ్మ గ్దదెలు ఉండే వరుస లోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గ్దదెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# సెంచరీలతో దుమ్ముదులిపిన కోహ్లీ, రోహిత్ శర్మ



## ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ పరుగుల వరద పారించిన దిగ్గజాలు

భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు. ఢిల్లీ తరపున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.మరోవైపు విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరపున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

# ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ



విజయ్ హజారే ట్రోఫీలో బుధవారం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ చేసి కొత్త రికార్డు సృష్టించాడు, కానీ కొన్ని గంటల్లోనే జార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వైభవ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఇషాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విజయ్ హజారేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు వీరిద్దరి పేరిట లేదు. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ కేవలం 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సకిబుల్ ఘనీ పేరిట నమోదైంది. ఇషాన్ కిషన్ విధ్వంసకర ఇన్నింగ్స్ సోషల్ మీడియాలో బాగా చర్చనీయాంశమైంది. 27 ఏళ్ల ఇషాన్ కిషన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 7 ఫోర్లు, 14 సిక్సులు వచ్చాయి. కర్ణాటకపై ఇషాన్ స్ట్రైక్ రేట్ 300 కంటే ఎక్కువగా ఉంది. దీంతో అభిమానులు ఈ బ్యాట్స్‌మెన్‌ను 2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో ఎంపిక చేయాలని సంతోషిస్తున్నారు. బిహార్ తరపున వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లో 190 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 16 ఫోర్లు, 15 సిక్సులు వచ్చాయి. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ 40 బంతుల్లో 128 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను 10 ఫోర్లు, 12 సిక్సులు కొట్టాడు. వీరిద్దరితో పాటు ఆయుష్ లోహరుకా 56 బంతుల్లో 116 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి సెంచరీల సహాయంతో బీహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలిపించిన ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో మిడిల్ ఆర్డర్‌లో ఆడాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇషాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ సహాయంతో జార?ండ్ 50 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# సందిగ్ధంలో పడిన యష్ దయాళ్ భవిష్యత్తు



ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించి, ఆ తర్వాత 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా భారీ ధరతో రిటైన్ అయిన యష్ దయాళ్ ఇప్పుడు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. జైపూర్‌లోని ఒక మైనర్ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో, బెయిల్ కోసం యష్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. జైపూర్ పోక్సో కోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఒక 17 ఏళ్ల బాలిక యష్ దయాళ్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో సహాయం చేస్తానని నమ్మించి, ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తూ గత రెండేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యష్ దయాళ్‌పై ఇది రెండో కేసు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఒక మహిళను పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలపై ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 69 కింద కేసు నమోదైంది. జైపూర్ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జైపూర్ కోర్టులో విచారణ సందర్భంగా యష్ దయాళ్ తరపు న్యాయవాదులు.. ఇది తప్పుడు కేసు అని, కక్షపూరితంగానే పెట్టారని వాదించారు. అయితే, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అంతకుముందు రాజస్థాన్ హైకోర్టు కూడా అతనికి స్టే ఇవ్వడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే.యష్ దయాళ్‌పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ యాజమాన్యం అతన్ని రిటైన్ చేసుకోవడంపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడిని జట్టులో ఉంచుకోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్ట్ చేస్తే లేదా విచారణ వేగవంతమైతే, ఐపీఎల్ 2026 నుంచి యష్ దయాళ్‌ను తప్పించే అవకాశం ఉంది. ఇప్పటికే యూపీ టీ20 లీగ్ నుంచి అతన్ని నిషేధించినట్లు వార్తలు వచ్చాయి. మైదానంలో వికెట్లు పడగొట్టి హీరోగా మారిన యష్ దయాళ్, ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని కోర్టులు స్పష్టం చేస్తున్న వేళ, ఈ యువ క్రికెటర్ భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడింది. దీనిపై ఆర్‌సీబీ ఫ్రాంచైజీ అధికారికంగా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150..

## • విజయ్ హజారే ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీ బీభత్సం




బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.

# నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు.రోషన్ అనస్వర రాజన్ జంటగా ప్రదీప్ అద్వైతం రూపొందించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఇప్పటికీ ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది.విజయ్ హజారే ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. బెంగళూరు వేదికగా ఢిల్లీతో ఆంధ్ర టీమ్ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఢిల్లీ తరపున కోహ్లీతో పాటు రిషభ్ పంత్ బరిలోకి దిగాడు.



# సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

## • మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ

టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయస్కారం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు.

## నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

### నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల




నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


## ఢిల్లీలో మెగా హంగామా..

# 'పెద్ది' షూటింగ్ లో రామ్ చరణ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, 'చికిరి చికిరి' పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి.బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది.ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం.ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా 'పెద్ది' రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.






## ప్రభాస్ 'రాజాసాబ్' సెన్సార్ పూర్తి..

# 3 గంటలకు పైగా రన్ టైం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హార్రర్ కామెడీ మూవీ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్దికుమార్ హీరోయిన్లుగా నటించారు.సినిమా ట్రైలర్, పాటలు ఇప్పటికే విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ డిసెంబర్ 27న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. మరోవైపు, ఈ సినిమా రన్ టైమ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం రన్ టైం 183 నిమిషాలు (3 గంటల 3 నిమిషాలు)గా ఉంది. ఇన్ని గంటల పాటు ప్రేక్షకులను దర్శకుడు మారుతి థియేటర్ లో కూర్చోబెట్టగలరా అనేది ఆసక్తికరంగా మారింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నుండి వస్తున్న వింటేజ్ స్టైల్ మూవీ కావడంతో, ఫ్యాన్స్ సినిమా కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

## అఖండ-2 మేకింగ్ వీడియో విడుదల




బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'అఖండ 2' ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. 'అఖండ 2: తాండవం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. 'అఖండ' సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది.తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. 'అఖండ 2' బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

## అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. "నేను ఎప్పుడు గర్భం దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గర్భం దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది" అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. "దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను.."అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గర్భం గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది